## విద్యార్థులకు షీటీం

# సూచనలు


◆ సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండండి




**మహబూబాబాద్ ఫిబ్రవరి 14, నవభూమి:** జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు మోడల్ పాఠశాల, నేరెడలో షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్ ఐ సునంద విద్యార్థులకు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో చట్టాలు, సైబర్ నేరాల గురించి వివరిస్తూ, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్‌లను లిఫ్ట్ చేయకూడదని, ముఖ్యంగా విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు బానిస కాకుండా చదువుపై దృష్టి సారించాలని, తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి చదువుపై శ్రద్ధ పెట్టాలని, మహిళలు ఆపదలో ఉన్నప్పుడు డయల్ 100, షీ టీం వాట్సాప్ నంబరు 8712656935 ను సంప్రదించాలని, ఒంటరిగా ప్రయాణించే మహిళలు 'టి-సేఫ్' (ట్రావెల్ సేఫ్) యాప్ ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. విద్యార్థినులు తమ వ్యక్తిగత వివరాలు, ఫోటోలు ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత ఫోటోలు పంచుకోవడం వల్ల బ్లాక్ మెయిల్‌కు గురయ్యే ప్రమాదం ఉంటుందని, అలాంటి సందర్భాల్లో భయపడకుండా షీ టీంను సంప్రదించాలని సూచించారు. షీ టీం ఫిర్యాదులను గోప్యంగా ఉంచుతుందని, బాధితురాలు స్వయంగా రాలేని పరిస్థితుల్లో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని తెలిపారు. షీ టీం సేవలకు 'ఫేస్‌బుక్', 'ట్విట్టర్', 'ఇన్‌స్టాగ్రామ్' ద్వారా 'క్యూఆర్' కోడ్ ద్వారా సంప్రదించవచ్చని తెలియజేస్తూ, మహిళ భద్రత భద్రతా సేవలు, సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు షీ టీం అధికారులకు తమ సందేహాలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. భద్రతాపరమైన సమస్యలు ఎదురైనప్పుడు మౌనం పాటించకుండా, సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో మోడల్ పాఠశాల నేరెడ ప్రధానోపాధ్యాయుడు వై. శ్రీకాంత్, అధ్యాపక బృందం, షీ టీం సభ్యులు అరుణ, రమేష్, భరోసా విభాగం నుంచి రేణుక, బేబీ, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ నుండి సుప్రజ పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థులు భద్రతాపరమైన చట్టాలు, సైబర్ నేరాల ప్రమాదాలు, మహిళల రక్షణ చర్యల గురించి సమగ్రంగా తెలుసుకున్నారు.





# నవభూమి వరంగల్

అనుబంధం

15 ఫిబ్రవరి,2025 శనివారం పేజిలు:4

www.epaper.navabhoomi.in


## ఆహార భద్రతను పాటించకపోతే

# చర్యలు తీసుకుంటాం

◆ నిబంధనలు కనుగుణంగా నాణ్యత ప్రమాణాలు పాటించాలి

◆ ప్రజలకు సురక్షితమైన ఆహారాన్ని అందించాలి

◆ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్




**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 14** ఆహార భద్రతను పాటించకపోతే కఠిన చర్యలను తీసుకుంటానని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ హెచ్చరించారు. శుక్రవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ఆహార పరిరక్షణ, ప్రమాణాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, డిసిపి రాజమహేంద్ర నాయక్లతో కలిసి కలెక్టర్ ఆహార భద్రతపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఆహార భద్రతపై ఆహార తయారీ, విక్రయ దారులకు ముందుగా అవగాహన కార్యక్రమం చేపట్టాలని ఆహార భద్రత అధికారులకు సూచించారు. ముందుగా యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని, షెడ్యూలు కూడా ఇవ్వాలని, సంబంధిత అధికారులకు సూచించారు. వినియోగ దారులను ఆకర్షించేందుకు ఆహారంలో వినియోగిస్తున్న హానికర రంగులు, నిషేధిత మయనీస్ వినియోగిస్తే జరిగేపరిమాణాలపై విక్రయదారులకు శిక్షణ కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఆహార భద్రతకై సంబంధిత అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందం ఏర్పాటు కావాలని, విస్తృత తనిఖీలుచేపట్టాలన్నారు. జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం ఆకస్మికంగా పర్యవేక్షణలుచేయాలి అన్నారు. ఆహార భద్రతలో నియమ నిబంధనలు పాటించని వారిపై తప్పని సరిగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈసమావేశంలో వైద్య శాఖ అధికారి డాక్టర్ మల్లికార్జున రావు, మహిళా శిశు సంక్షేమ అధికారిని ఫ్లోరెన్స్,వ్యవసాయశాఖ అధికారి రామారావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆహార భద్రత శాఖ ఉమ్మడి జిల్లాల అధికారి కృష్ణమూర్తి, జిల్లా అధికారి వినీల్, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు సాధిక్ అలీ తదితరులు పాల్గొన్నారు.




# బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్

# 16 నుంచి 28 వరకు మరోసారి కులగణన సర్వే

### టోల్ ఫ్రీ, ప్రజాపాలన సేవా కేంద్రాలు, ఆన్లైన్ నమోదు ద్వారా పాల్గొనవచ్చు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 14** తెలంగాణలో తొలిసారి చేపట్టిన కులగణన సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) లో ఎవరైతే వివిధ కారణాలతో పాల్గొన లేక పోయిన వారి కోసం మరోసారి సర్వే నిర్వహణ ఉంటుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. ఈనెల 16 నుంచి 28 వరకు సర్వేను నిర్వహిస్తామని ఇందుకు గాను టోల్ ఫ్రీ, ప్రజాపాలన సేవా కేంద్రాలు, ఆన్లైన్ నమోదు ద్వారా ప్రజలు తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈఅవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, సర్వేకు సహకరించాలని, పూర్తివివరాలను ఇవ్వాలని కలెక్టర్ కోరారు.

# బిఆర్ఎస్ నాయకులకు వింత జబ్బు సోకింది

### మీడియాలో కనిపించకపోతే బిపి పెరుగుతుంది

### సమావేశాలను పెట్టడానికి జిల్లాలకు వెళ్తున్నారు

### ఈ జబ్బు ఎక్కువగా కేటీఆర్ కవితలకే ఉన్నది

**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 14** బిఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయి ఆగమాగం అవుతున్నారని, తొందరపడి నానా గాయిగాయి చేస్తున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు విమర్శించారు. స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారాన్ని కోల్పోయడంతో మతి భ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. తెల్లారి లేస్తే కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోయడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ నాయకులు ఎంత తొందర పడినా 4ఏళ్ల తర్వాతనే ఎన్నికలు వస్తాయని గుర్తుకు చేశారు.. ఒకవేళ ఉప ఎన్నికలు వస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. గురువారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రం 10ఏళ్ల తర్వాత అప్పుల కుప్పగా మారిందని చెప్పారని తెలిపారు. ఇది బిఆర్ఎస్ చేసిన అభివృద్ధా? అని అంటూ దుయ్యాబట్టారు. బిఆర్ఎస్ నాయకులకు వింత జబ్బు సోకిందని, ప్రతీ రోజున మీడియా పేపర్లలో కనిపించకపోతే బీపి పెరుగుతుందని ఏద్దేవా చేశారు. కేవలం మీడియాసమావేశాలు పెట్టడానికే జిల్లాలకు వెళ్తున్నారని ఈవింత జబ్బు మరింత ఎక్కువగా కేటీఆర్, కవితలకే సోకిందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల గురించి కవితకు ఏమీ అవసరమని, ఆమెను ఎవరడిగారని ప్రశ్నించారు?. అవకాశవాదం విషయానికి వస్తే కవిత కంటే పెద్ద అవకాశావాది అనేది మరొకరు ఉండరని స్పష్టం చేశారు. ఈకార్య క్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## బంజారాల ఆరాధ్య దైవం

# సంత్ సేవాలాల్ మహారాజ్

- ప్రభుత్వం ఆధ్వర్యంలో బంజారాల సంస్కృతి సంప్రదాయాల వేడుకలు
- 19న నియోజకవర్గ కేంద్రంలోని పద్మావతి ఫంక్షన్ హాల్లో ఉత్సవాలు
- 1000 మందికి తగ్గకుండా సభ నిర్వహణ
- ఇంటి పండుగలా భావించి బంజారాలు, గిరిజనులు తరలి రావాలి
- అధిక సంఖ్యలో పాల్గొని జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి




**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 14** బంజారాల ఆరాధ్య దైవమైన శ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టేలా ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించు కుందా మని మాజీఉపముఖ్యమంత్రి, స్టేషన్ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై 7మండలాల గిరిజన, బంజారా నాయకులతో ఎమ్మెల్యేసమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకునే పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 15నుండి 21వరకు అధికారికంగా నిర్వహించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని తెలిపారు. అందులో భాగంగా ఈ నెల19వ తేదీన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రం జఫర్ గడ్ రోడ్డులోని పద్మావతి ఫంక్షన్ హాల్లో ఉదయం 11:00గంటలకు సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈవేడుకలను అత్యంత వైభవంగా, బంజారాల సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో 2కోట్లతో బంజారా భవన్ నిర్మాణ పనులు కొనసాగితున్నాయని తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని చాలా తండాలు గ్రామ పంచాయతీలుగా మారాయని, నియోజకవర్గ పరిధిలోని అన్ని తండలలో 50కోట్ల రూపాయలతో సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. ఇంకా చేపట్టాల్సిన రోడ్ల ప్రతిపాధనలను ప్రభుత్వానికి పంపించినట్లు, తండలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తండాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. నియోజక వర్గంలోని బంజారా, గిరిజన సోదరులు ఈనెల19న జరిగే సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను ఇంటి పండుగలా భావించి అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని బంజారా ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో అభివృద్ధి పనులను పూర్తిచేస్తాం

**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 14** జిల్లాలోని పాఠశాలల్లో అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా పి.ఎం.శ్రీ , సమగ్ర శిక్ష పథకాల అమలు తీరుపై హైదరాబాద్ నుండి పాఠశాలవిద్య డైరెక్టర్ నర్సింహ రెడ్డితో కలిసి రాష్ట్ర విద్యా శాఖ సెక్రెటరీ యోగిత రాణా జిల్లాకలెక్టర్లతోసమీక్షించారు. ఈవీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ సంబంధిత పాఠశాలల విద్యాశాఖ అధికారులతో పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లాలోని పి.ఎం.శ్రీ క్రింద ఎంపిక చేయబడిన 15 పాఠశాలల్లో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం విడుదల చేయబడిన నిధులు, అలాగే అన్ని పాఠశాలల్లో అభివృద్ధి పనులు సమగ్రంగా నిర్వహించడానికి సమగ్ర శిక్ష క్రింద కేటాయించిన నిధులు వాటి యొక్క వినియోగంపై పలు సూచనలు చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు ఈఆర్థిక సంవత్సరంలోనే పూర్తి చేయాలని రాష్ట్ర విద్యా శాఖ సెక్రెటరీ యోగిత రాణా అధికారులను ఆదేశించగా పనులు వేగవంతం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. వివిధ పనులను మంజూరు చేయడం జరిగిందని, నాణ్యతమైన ప్రమాణాలను పర్యవేక్షిస్తు పనులను నిర్ణీత సమయంలో పూర్తిచేసి నివేదిక అందజేస్తా మన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ సమీక్షించారు. పాఠశాలల్లో చేపడుతున్న అభివృద్ధి



జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

పనుల ప్రగతి వేగవంతం గా ఉండాలని సోలార్ ఫెన్సింగ్ చేపట్టాలన్నారు సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయాలని, గ్రీనరి కొరకు మొక్కలు నాటించాలని, ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేసి కూరగాయల పెంపకం చేపట్టాలన్నారు. పాఠశాల తలుపులు, కిటికీ తలుపులు మరమ్మత్తు చేయించాలన్నారు. హైమాస్ లైట్స్ ఏర్పాటు చేయాలన్నారు. విజ్ఞానాన్ని అందించేందుకు విద్యార్థులతో చరిత్రాత్మక ప్రదేశాలు ,ప్రాజెక్టులు, ఉన్నత విద్యాలయాలనుసందర్శింపచేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా విద్యాశాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మెరుగైన భవిష్యత్తు కోసం ప్రత్యేక తరగతులు: అదనపు కలెక్టర్





**మహబూబాబాద్ ఫిబ్రవరి 14,నవభూమి:**శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో చిన్నగూడూరు మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ , మండల ప్రాథమి పాఠశాల, నిర్మాణంలో ఉన్న రెండు పడకల గదుల పనులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు,ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు సబ్జెక్టులవారిగా ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు, మన ఊరు మనబడి,కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే సిద్ధం చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు,పాఠశాలలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు పట్టికలను రికార్డులను పరిశీలించారు, పాఠశాల ఆవరణంలో ప్రతినిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని షెడ్యూల్ ప్రకారం సానిటేషన్ నిర్వహించాలన్నారు,నిర్మాణంలో ఉన్న రెండు పడకల గదులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యల గురించి సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు,ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక తహసిల్దార్ షేక్ మహబూబ్ అలీ, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి రామారావు, మండల పంచాయతీ విస్తరణ అధికారి రజిని, అసిస్టెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

**మహాముత్తారం ఫిబ్రవరి14 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలో ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సొసైటీ వ్యవస్థాపకులు లింగమల్ల జ్యోతి శంకరయ్య ఆదేశాల మేరకు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు భారతరత్న డా" బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జీవిత చరిత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. అనంతరం విద్యార్థులకు మొదటి బహుమతి, ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతి ప్రైస్ మనీ రూపంలో అందించడం జరిగింది. ఈ పోటీలో పాల్గొన్న మిగతా విద్యార్థులకు ప్రోత్సాహకంగా పెన్నులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాఠశాల హెచ్ఎం లావుడ్య ప్రకాష్ మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేశాడని ఆయన దళితుల ఆరాధ్య దైవమన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో అందరూ నడవాలని, ఆ మహానీయుని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహాముత్తారం నవభూమి రిపోర్టర్ గంధం రాజు, ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ కాటారం డివిజన్ బాధ్యులు మహేందర్, బాలకృష్ణ, ఉపాధ్యాయులు రామ్ సింగ్, మధూకర్, మంజుల, సోషల్ టీచర్, వ్యాయామ ఉపాధ్యాయురాలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రెడ్డిపల్లి నుండి పోచంపల్లి మెయిన్ రోడ్డు వరకు డాంబర్ రోడ్డు మంజూరు చేయాలి



**మహాముత్తారం ఫిబ్రవరి13 నవభూమి:** మహాముత్తారం మండలంలోని రెడ్డిపల్లి గ్రామం చాలా వెనుకబడిన మారుమూల ప్రాంతం. ఒకప్పుడు రహదారి లేని అటవీ గ్రామం. మండల కేంద్రానికి 40 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. గత ప్రభుత్వం రెడ్డిపల్లి నుండి కనుకునూరు వరకు రోడ్డు వేశారు. వాస్తవానికి రెడ్డిపల్లి గ్రామం పోచంపల్లి గ్రామానికీ దగ్గరగా ఉంటుంది, తక్కువ దూరంలో మెయిన్ రోడ్డుకు చేరుకోవచ్చును. గ్రామానికి సంబంధించిన ప్రజా సమస్యల పరిష్కారం కోసం మండల కేంద్రంలోని కార్యాలయాలకు రావాలంటే చాలా దూరం నుండి తిరిగి రావాల్సి వస్తుందని రెడ్డిపల్లి గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రజా రవాణాకు అనుకూలంగా పోచంపల్లి మెయిన్ రోడ్డు నుండి రెడ్డిపల్లి వరకు తక్షణమే డాంబర్ రోడ్డు మంజూరు చేయాలని, రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి పూర్తిచేయాలని మారుమూల ప్రాంతంలో ఉన్న తమ గ్రామానికి తక్కువ దూరంలో రవాణా సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మారేపల్లి శ్యామ్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన కడియం.శ్రీహరి

### మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే,కడియం శ్రీహరి



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 14** చిల్పూరు మండలం రాజవరం గ్రామ మాజీ ఎంపిటిసి మారేపల్లి శ్యామ్ కుమార్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా శుక్రవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరీ పరామర్శించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,అత్యంత సన్నిహితుడైన శ్యామ్ కుమార్ను కోల్పోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. శ్యామ్ కుమార్ లేని లోటును పూడ్చలేనిదని, వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనగామలో అగ్నిప్రమాదం.. భారీగా ఆస్తినష్టం

**జనగామ నవభూమి :** జనగామ జిల్లా కేంద్రంలో గురువారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పెద్ద ఎత్తున ఆస్తినష్టం వాటిల్లింది. జనగామ పట్టణంలోని జై భవాని ఎలక్ట్రికల్, హార్డ్వేర్, పెయింట్స్ దుకాణంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో దుకాణాలు పూర్తిగా కాలిపోయాయి. దుకాణాల దగ్గరలోని ఇళ్లలో ఉన్న ప్రజలను పోలీసులు అప్రమత్తం చేశారు. రూ. 50 లక్షలకు పైగానే ఆస్తి నష్టం జరిగినట్లు పోలీసులు అంచనా వేస్తున్నారు. అగ్నిమాపక వాహనాలు వచ్చే సరికి విలువైన పరికరాలు, సామాగ్రి పూర్తిగా కాలిపోయి బూడిదయ్యాయి.సంఘటన జరిగిన స్థలానికి జనగామ డీపీసీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ చేతన్ నితిన్ , జనగామ సీఐ దామోదర్ రెడ్డి, నర్మెట్ట సీఐ అబ్బయ్య చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వెంటనే సంటఘన స్థలానికి వచ్చి మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. భారీగా ఆస్తి నష్టం జరగడంతో దుకాణ యజమానులతో పాటు కుటుంబసభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. అగ్నిప్రమాదం ఎలా జరిగిందనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# బద్దం యాకుబ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయం- ఝాన్సీ రాజేందర్ రెడ్డి





**రాయపర్తి ఫిబ్రవరి 14 (నవభూమి) :**రాయపర్తి మండలం జగన్నాథపెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం యాకుబ్ రెడ్డి 20వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని, వారి కుమారుడు తో కలిసి యాకుబ్ రెడ్డి విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. బద్దం యాకుబ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను స్మరించుకున్నారు ఝాన్సీ రెడ్డి వెంట జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, ఆకుల సురేందర్ రావు, హమ్యా నాయక్ ,ఈదులకంటి రవీందర్ రెడ్డి, ఎండి నయీమ్, కుంట రమేష్ వనజ రాణి మరియు మండల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, గ్రామ నాయకులు' పార్టీ నాయకులు, తదితరులు, ఉన్నారు..

# గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసిన పోలీసులు

### పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి

**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 14** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం పాలకుర్తి పోలీసులు అరెస్టు చేశారు.పోలీసుల వివరాల ప్రకారం.. మహారాష్ట్ర కు చెందిన ఇద్దరు వ్యక్తులు ఒరిస్సా నుండి గంజాయి కొనుగోలు చేసి మహారాష్ట్ర కు తరలిస్తుండగా పోలిసులు అరెస్ట్ చేశారు.వారి వద్ద నుండి 32 కిలోల గంజాయి, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.



# హార్ట్ స్ట్రోక్‌తో చికిత్స పొందుతున్న రిపోర్టర్ బీసన్నను పరామర్శించిన పెబ్బేరు ప్రెస్ క్లబ్ పాత్రికేయులు

### పెబ్బేరు ప్రెస్ అధ్యక్షుడు బాలవర్ధన్





**పెబ్బేరు–నవభూమి ఫిబ్రవరి 14:** హార్ట్ స్ట్రోక్‌తో అస్వస్థులైన వనపర్తి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నవభూమి స్టాఫ్ రిపోర్టర్ చింతకుంట బిసన్న ను పెబ్బేరు ప్రెస్ క్లబ్ రిపోర్టర్‌లు పరామర్శించారు, అనంతరం బిసన్న ఆరోగ్యం పై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు, మెరుగైన చికిత్స అందించాలని సూపర్డెంట్ రంగారావును కోరారు, పెబ్బేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్, సహచర జర్నలిస్టు మిత్రులు టీయుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ చేతుల మీదుగా జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ రంగారావు ఆధ్వర్యంలో పెబ్బేరు ప్రెస్ క్లబ్‌లో జర్నలిస్ట్‌ల ద్వారా సేకరించిన రూ. 7500లను శుక్రవారం ఆయనకు అందజేయడం జరిగింది. కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పరుశరామ్, ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్, సంయుక్త కార్యదర్శి రాజేంద్రప్రసాద్, జర్నలిస్టు మిత్రుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అవ్వా.. పెన్షన్ అందుతుందా.. ఆప్యాయంగా పలకరించిన వనపర్తి ఎమ్మెల్యే మేఘరెడ్డి

**పెబ్బేరు–నవభూమి ఫిబ్రవరి 14:** పెబ్బేరు మండలం నవభూమి ఫిబ్రవరి 14: వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని ఓ అవ్వ ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు అది చూసి జనం సంతోషం వ్యక్తం చేశారు తమ నాయకుడు ప్రజా నాయకుడని ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు పేర్కొన్నాయి. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో పర్యటించారు. ఈ క్రమంలో రంగాపురం గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలు ఎమ్మెల్యే వద్దకు రాగా ఎమ్మెల్యే ఆమెను ఆప్యాయంగా అవ్వా బాగున్నావా అని పలకరించారు. ఈ క్రమంలోనే సదరు అవ్వ ఎమ్మెల్యేను ఆలింగనం చేసుకుని కన్నీరు పెట్టుకున్నారు. ప్రభుత్వం నుండి పింఛను వస్తుందా? అని ఎమ్మెల్యే అడగ్గా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతినెల పించన్ అందుతుందని కాంగ్రెస్ సర్కారు వృద్ధులను కడుపులో పెట్టుకొని చూసుకుంటుందని చెప్పారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాకే తమకు తాగునీటి కష్టాలు తీరాయని, ప్రతి నెల టైంకు పించాన్ అందుతుందని అవ్వ చెప్పింది. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ఎమ్మెల్యే మేఘారెడ్డి హామీనిచ్చారు. అందరి క్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మేఘారెడ్డి స్పష్టం చేశారు. సదరు వృద్ధురాలి యోగక్షేమాలు ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అండగా ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా స్వయంగా ఎమ్మెల్యే తనతో మాట్లాడి యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడం పట్ల ఆ వృద్ధ మహిళ ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేసింది.



# బాధిత కుటుంబాలకు పరామర్శ, ఆర్థిక సహాయం అందజేత

### అధైర్య పడొద్దు..అండగా నేనుంటాను

### బిజెపి సీనియర్ నాయకులు...పుల్లగూర్ల కృష్ణారెడ్డి





**కల్వకుర్తి ఫిబ్రవరి13,నవభూమి:-** కల్వకుర్తి మండలం కుర్మిద్ద గ్రామానికి చెందిన వర్కుల రాములు అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న బిజెపి సీనియర్ నాయకులు పుల్లగూర్ల కృష్ణారెడ్డి ఆత్మకు శాంతి కలగాలని తెలిపే దక్షిణ ఆర్థిక సహాయం గా రూ”3000 రూపాయలు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. అదేవిధంగా ఇటీవలే తగాదాల వల్ల గాయపడ్డ ఇరుకలి పోచయ్యకు రూ “3000 రూపాయలు శాస్త్ర చికిత్స కోసం ఆర్థిక సహాయం చేయడం జరిగింది. భవిష్యత్తులో బాధిత కుటుంబాలకు అన్ని రకాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్ గౌడ్, సైదులు గౌడ్, కాలే సాయిలు, మంగలి శేఖర్, కాలే చంద్రయ్య, గోవర్ధన్ రెడ్డి, చాకలి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి,

### వనపర్తి జిల్లా వైద్యాధికారి ( డిఎంహెచ్వో) అల్లే శ్రీనివాసులు

**వీపనగండ్ల ఫిబ్రవరి 15నవభూమి** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మాత్తుగా తనిఖీలు చేసిన వనపర్తి జిల్లా వైద్యాధికారి ( డి ఎం హెచ్వో) అల్లే శ్రీనివాసులు ,, వీపనగండ్ల మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి, మిషన్ మధుమేహ స్క్రీనింగ్ మరియు అనుమానిత కేసులు, ఆన్లైన్ నమోదు చేయాలని అన్నారు. అలాగే ఆసుపత్రి ప్రసవాలు మెరుగు పర్చాలని అవసరమైతే అపరేషన్ మన వీపనగండ్ల ఆసుపత్రి లో ఏర్పాటు చేద్దామని డాక్టర్లు వంశీకృష్ణ నోడల్ ఆఫీసర్, రాజశేఖర్ తో చర్చించారు, అదేవిధంగా ఉపకేంద్రాలవ్వారిగా వివరాలు తెలుసుకొని పూర్తిచేయాలని అన్నారు. అలాగే ప్రజలు రైతులు వేసవిలో ఎండ దెబ్బకు తగిన జాగ్రత్తలు సూచనలు ఇస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ఆరోగ్యసేవలు అందించాలని విధుల పట్ల ఎవరు కూడా నిర్లక్ష్యం వహించడం తగదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్లు, హేమవర్ధన్,శ్వేత,కరుణశ్రీ,భాగ్యశ్రీ మరియు సూపర్వైజర్స్ దయామణి,కేశవులు, కళమ్మ మరియు రాములు,జహంగీర్, హెచ్ ఎ, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.





# సేవాలాల్ జయంతికి ప్రతి గ్రామం,తండాల నుండి గిరిజనులు భారీ సంఖ్యలో తరలిరావాలి



**కడ్తాల్,ఫిబ్రవరి 14,నవభూమి:-** బంజారాల ఆరాధ్య దైవం సద్గురు శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతికి ఫిబ్రవరి 15 శనివారం రోజున ఉదయం 10 గంటలకు కడ్తాల్ మండల కేంద్రంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. కాబట్టి కడ్తాల్ మండలంలోని ప్రతి గ్రామాల, తండాల నుండి గిరిజనులు పార్టీలకు అతీతంగా భారీ ఎత్తున కడ్తాల్ మండల కేంద్రానికి తరలివచ్చి సేవాలాల్ జయంతిలో పాలుపంచుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు,కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయాన్నే ఎనిమిది గంటలకు ప్రతి గ్రామంలో తండాలలో భోగ్ బండారు కార్యక్రమం నిర్వహించుకొని 10 గంటల లోపల మండల కేంద్రానికి తరలిరావాలని కోరారు.

# శ్రీశ్రీశ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయానికి ఆరు లక్షలతో అభివృద్ధి

### తర్నికల్ మాజీ సర్పంచ్ చెన్ రెడ్డి పవన్ కుమార్ రెడ్డి



**కల్వకుర్తి,ఫిబ్రవరి 14,నవభూమి:** కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ కాశీ విశ్వేశ్వర దేవాలయం అభివృద్ధికి తన వంతు సహాయంగా గ్రామ మాజీ సర్పంచ్ చెన్ రెడ్డి పవన్ కుమార్ రెడ్డి 6 లక్షల రూపాయలతో ఆలయంలోని ప్రవహరి గోడ,అదనపు గదుల నిర్మాణం కోసం పనులను ప్రారంభించారు.కాశీ విశ్వేశ్వర ఆలయాన్ని తన సొంత డబ్బులతో అభివృద్ధి చేయాలని లక్ష్యంతో ముందుకు వచ్చిన చెన్ రెడ్డి పవన్ కుమార్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామస్తులు కోండ్ల జంగయ్య,బచ్చులకూర ప్రశాంత్, సుగుణాచారి,చంద్రకాంత్, శ్రీధర్,యాపర్ల కృష్ణారెడ్డి, కర్నెకోట నరేష్, రౌత కిరణ్, గారెల వెంకటయ్య,గారెల సత్యం,మొర్గలి మహేష్,బాలాన్ పల్లి శ్రీను, కొండల్ రెడ్డి,విజేందర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి జూపల్లి ఆదేశాలతో వెలగొండ, బుసిరెడ్డిపల్లి రోడ్లను అధికారులతో కలిసి పరిశీలించిన

### పర్యాటకశాఖ అధికారి కల్వరాల నరసింహ





**వీపనగండ్ల ఫిబ్రవరి 15 నవభూమి**వీపనగండ్ల మండల పరిధిలో కల్వరాల గ్రామంలో రైతుల పంట పొలాలలో రోడ్లను పరిశీలించిన నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ వెలగొండ,బుసిరెడ్డిపల్లి 416 సర్వే నెంబర్ వెంట గ్రామ రైతుల పంట పొలాలకు త్వరగా దారి నిర్మించాలనే ప్రతిపాదనను గురువారం నాడు మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి చర్చించగా మంత్రి జూపల్లి కృష్ణారావు పంచాయతీ రాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ తో,వనపర్తి జిల్లా డి ఆర్ డి ఓ ఉమా దేవి తోఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా రోడ్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో ఎన్ఆర్ఈజీఎస్ జూనియర్ ఇంజినీర్ అంజన్ రెడ్డి , ఏపీవో శేఖర్ గౌడ్,టెక్నికల్ అసిస్టెంట్ గంగాధర్ గారు ఆయా పంట పొలాల రోడ్ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు రవీందర్ గౌడ్, బందేల శ్రీకాంత్, పొచమోనీ ఆంజనేయులు,రంగపురం తిరుపతయ్య,చిక్కేపల్లి వెంకటయ్య, బండారు కురుమయ్య, భాస్కర్ గౌడ్, ఈలకత్తి దర్గయ్య తదితరులు ఉన్నారు.